# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

**పత్రికా ప్రకటన** తేది.25-02-2017.

ఈ రోజు అనగ ది.25.02.2017న సాయంత్రం విజయవాడ సిటీలోని వివిధ కళాశాలలు శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ, నలంద కాలేజీ, శారధా కాలేజీ, పి.వి.సిద్ధార్ధా కాలేజీ, ధనేకుల ఇంజనీరింగ్, గురుకులాస్ మరియు కె.బి.న్ కాలేజీ దగ్గర ట్రాఫిక్ అడిషినల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాలు నడుపుతున్న విద్యార్ధుల పై తనికీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నలడపుతున్న వారు మరియు ట్రీపుల్ రైడింగ్ చేస్తున్న 60 మంది విధ్యార్ధులను పట్టుకున్నారు. అనంతరం విద్యార్ధుల తల్లిదండ్రులను పిలిపించి కె.యస్.వ్యాస్ కాంప్లెక్స్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భముగా శ్రీ టి.నాగరాజు గారు, అడిషినల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, యమ్.వెంకటేశ్వర్లు గారు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్-3, మరియు వి.సుబ్బరాజు ఇనెస్పెక్టర్లు మాట్లాడుతూ విజయవాడ సిటీలో సగటున రోజుకి రోడ్డు ప్రమాదాలలో ఒకరు చనిపోతున్నారని, వీరిలో టూ వీలర్ రైడర్స్ ఎక్కువగా చనిపోతున్నారని తెలిపినారు. సెక్షన్ 181 మోటార్ విహనాల చట్టం 1988, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడిపితే 500 రూపాయల జరిమానా లేదా మూడు నెలలు జైలు శిక్ష విధంచడం జరుగుతుందని, మైనర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికీ వాహనం ఇస్తే సెక్షన్ 180 క్రింద వాహనం యజమానికి 1000 రూపాయల జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష విధంచడం జరుగుతుందని చెప్పారు. తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరం మరియు ప్రమాదం అని తల్లిదండ్రులకు సూచించారు.

ప్రతి వాహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సురెన్సు కలిగా ఉండి, హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రీసుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చెయ్యరాదని, విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

తరచూ ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించే వారిపై ఆధార నెంటర్ ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.

విజయవాడ సిటీలో ప్రతి రోజు వాహన తనిఖీలు నిర్వహించబడతాయని తెలిపారు. వాహన తనిఖీ సమయంలో, పోలీసులు వాహనాలు ఆపినప్పుడు, వాహనాలు ఆపకుండా, ఓవర్ స్పీడుతో డ్రైవ్ చేసి, అక్కడినుండి తపించుకొనే ప్రయత్నంలో ప్రమాదాలకి గురువుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకి కూడా హని జరుగుతుందని, ప్రజలు పోలీసు వారికి వాహన తనిఖీ సమయంలో సహకరించాలని కోరారు.

---xx---